క్లుప్తంగా

రోడ్లపై చెత్త కనిపిసే చర్యలు

తెనాలిఅర్బన్: రోడ్లపై చెత్త కనిపిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వా యేసుబాబు హెచ్చరించారు. 14వ వార్డులో శనివారం జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. కాల్వల్లో వ్యర్థాలు వేయకుండా చూడాలన్నారు. అలాగే రోడ్లపై ఉన్న భవన నిర్మాణ మెటీరియల్‌ను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఆయన వెంట పలువురు మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోండి

తెనాలిఅర్బన్: ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దిశగా ప్రయత్నించాలని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల అధ్యక్షులు బొల్లిముంత అమరేశ్వరరావు, ప్రిన్సిపల్ చింతల శ్రీనివాసరావులు పేర్కొన్నారు. బుర్రిపాలెం రోడ్డులోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలోనే మంచి ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బొల్లిముంత శివరామకృష్ణ, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో నీటి నమూనాలు సేకరించండి

మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ పి.శ్రీకాంత్

తెనాలిఅర్బన్: నీటి నమూనాలను నిర్ణీత సమయంలో తీసి పరీక్షలు చేయించాలని మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ పి.శ్రీకాంత్ ఆదేశించారు. వీఎస్సార్ కళాశాల సమీపంలోని రక్షిత నీటి పథక ప్రధాన పంపింగ్ కేంద్రాన్ని శనివారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ప్రజలకు పంపిణీ చేసే రక్షిత నీటిని ఎప్పటికప్పుడు శుద్ధి చేస్తూ సరఫరా చేయాలన్నారు. ఆవరణను కూడా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మంచినీరు సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తెలియజేయాలని సూచించారు. ఆయన వెంట డీఈ శ్రీనివాసులు, ఏఈలు, సిబ్బంది ఉన్నారు.

మహిళలు చదువులో రాణించాలి

తెనాలిఅర్బన్:సమాజంలో మహిళలకు గౌరవం దక్కాలంటే అందరూ చదువులో రాణించాలని జెఎంజె కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ రోజీలీ పేర్కొన్నారు. జెఎంజె మహిళా కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ విద్యార్థినీల పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినీలు ఎక్కువగా ఫోన్‌లు ఉపయోగించకుండా చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థినీల ప్రవర్తను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.వనజ, డాక్టర్ దాసరి విజయలక్ష్మి, కె.షకీనా, పి.సతీష్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి దాతల వితరణ

తెనాలి: పట్టణానికి చెందిన వ్యాపారవేత్త ఒగ్గు శివబాలప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన సతీమణి పద్మావతి, కుమారుడు బుర్రిపాలెంరోడ్డులోని శ్రీమహాత్మా సేవాశాంతి ఆశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అయితానగర్ వాస్తవ్యుడు రవివరపు హరీష్ పుట్టినరోజు సందర్భంగా తల్లి విశ్రాంత ప్రధానోపాధ్యాయి రవివరపు తారా టీచర్, కుమారుడు హేమంత్‌లు ఆశ్రమవాసులకు భోజనం ఏర్పాటుచేశారు. పులగం ప్రవీణ్, శివధనుష్ దంపతుల కవల పిల్లలు శ్రీవర్షిత, వర్షిత సాయిల పుట్టినరోజు సందర్భంగా ఆ దంపతులు ఆశ్రమానికి నిత్యావసర వస్తువులను అందజేశారు. ఆశ్రమ వ్యవస్థాపకుడు వజ్రాల రామలింగాచారి దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాలు పంపిణీ

తెనాలి: హార్వెస్ట్ ఇండియా సంస్థ ద్వారా పేదలకు అండగా నిలబడుతున్న ఆ సంస్థ అధినేత కత్తెర సురేష్‌కుమార్, హెనీక్రిస్టినా దంపతులు అభినందనీయులని గుంటూరు-కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. హార్వెస్ట్ ఇండియా అధినేత కత్తెర సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు స్థానిక మార్కెట్ సెంటర్లో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మహాత్మా గాంధీ మార్కెట్‌లో 400 మంది పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



నందివెలుగులో అన్నపూర్ణాదేవి అలంకారంలో కనకదుర్గాదేవి



కరెవరంలో లలితాత్రిపురసుందరీ దేవి అలంకారంలో..



గంగానమ్మపేటలో లలితాత్రిపుర సుందరీదేవి అలంకారంలో...



దేవీచౌక్‌లో మహాదుర్గాదేవి అలంకారంలో రాజరాజేశ్వరిదేవి

వైభవంగా దేవి శరన్నవరాత్ర్యుత్సవాలు

ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్న ఆలయాలు

తెనాలి: దసరా పర్వదినం సందర్భంగా పట్టణంలోని ఆలయాల్లో శ్రీదేవీ శరన్నరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయాల్లో అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించారు. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంటున్నారు. రాత్రివేళ విద్యుత్ వెలుగులతో శోభిల్లుతున్న ఆలయాల్లో అటు భక్తులు, ఇటు సాంస్కృతిక ప్రదర్శనలతో సందడి నెలకొంటోంది. ఆరో రోజైన శనివారం నాటి అలంకారాలు ఇలా ఉన్నాయి.

వారాహీదేవిగా వాసవిమాత

స్థానిక బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆరో రోజైన శనివారం శ్రీవాసవి అమ్మవారు శ్రీవారాహీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇదే ఆలయ ప్రాంగణంలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని శ్రీకామాక్షీదేవిగా అలంకరించారు. అలంకారం, ప్రసాదం దాతలుగా శ్రీశివాని ఆగ్రో ప్రాసెసింగ్ ఇండస్ట్రీ, తెనాలి, శనగపల్లి నరేంద్రకుమార్ వ్యవహరించారు. సాయంత్రం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆలయాన్ని సందర్శించి, శ్రీవాసవీ మాతకు పట్టువస్త్రాలను సమర్పించారు. పూజల్లో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పరుచూరి సుబ్బారావు బృందంచే 'భక్తిరంజని', శ్రీశ్రీనివాస కూచిపూడి నాట్యాలయం-తెనాలి నృత్యగురువు బి.రంగనాయకి శిష్యబృందం నృత్యాంశాలను ప్రదర్శించారు. ఆలయ కమిటీ పెద్దలు పర్యవేక్షించారు.

లలితా త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు

తెనాలిటౌన్: దసరా ఉత్సవాల్లో భాగంగా రూరల్ మండలం నందివెలుగు గ్రామంలో వేంచేసియున్న కనకదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శనివారం అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. మండలంలోని కఠెవరం దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు లలితా త్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పట్టణ గంగానమ్మపేటలోని శ్రీ కామాక్షమ్మ దేవాలయంలో అమ్మవారు శ్రీ లలితాత్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఫణీ అమ్మవారికి పూజాధి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



శ్రీవాసవి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని



చారిత్రక పాత శివాలయంలో శ్రీగాయత్రిమాతగా..



శ్రీవాసవిమాతకు శ్రీవారాహీదేవి అలంకారం



రామలింగేశ్వరపేటలో లలితాత్రిపురసుందరి దేవిగా

పింఛన్ల పంపిణీని బహిష్కరిస్తున్నాం

ఇన్‌చార్జి కమిషనర్ శ్రీకాంత్‌కు వినతి పత్రం ఇచ్చిన ఉద్యోగులు

తెనాలిఅర్బన్: వచ్చే నెలలో జరిగే పింఛన్ల పంపిణీని బహిష్కరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ తెనాలి నాయకులు ప్రకటించారు. తెనాలి పట్టణ పరిధిలోని సచివాలయ ఉద్యోగులు శనివారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేశారు. అనంతరం ఇన్‌చార్జి కమిషనర్ పి.శ్రీకాంత్‌ను తన కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు కొద్ది నెలలుగా సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. సమ్మె నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం చర్చలకు పిలవకపోవడంతో వచ్చే నెల పంపిణీ చేయాల్సిన పింఛన్లను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. నాయకులు పచ్చ అసదీప్, పినపాటి వీరేంద్రకుమార్, మర్రి శేషుబాబు, ప్రశాంతిరెడ్డి, వినుకొండ అనిల్‌కుమార్, జంగం రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సంజీవరావు

తెనాలిఅర్బన్: జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి కె.సంజీవరావు పేర్కొన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వీఎస్సార్ అండ్ ఎన్వీఆర్ కళాశాలలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తహసీల్దార్ గోపాలకృష్ణ, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషర్ పి.శ్రీకాంత్‌లు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను డెవలప్ చేసుకుంటే త్వరగా జీవితంలో స్థిరపడవచ్చని చెప్పారు. 19 కంపెనీల ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 344 మంది ఉద్యోగాలు సాధించినట్లు అధికారులు తెలిపారు. వారిని అభినందించి నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తెనాలి, కొల్లిపర ఎంపీడీవోలు దీప్తి, విజయలక్ష్మి, కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, ప్రిన్సిపల్ ఈ.షీలా, తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో సంజీవరావు, తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో దీప్తి

వైఎస్సార్ సీపీలో కార్యకర్తలకు గుర్తింపు తథ్యం

సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలు, నాయకులు తగిన గుర్తింపు, గౌరవం తప్పకుండా లభిస్తాయని ఆ పార్టీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. నూతన పదవుల్లో నియమితులైన వారు పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషిచేయాలని సూచించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలిగా నియమితులైన కొంగర రాగమంజరి, మైనారిటీ విభాగం పట్టణ అధ్యక్షుడిగా నియమితుడైన షేక్ సుభాని, పట్టణ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు బండ్లమూడి నాగేశ్వరరావు (నాని), రూరల్ మైనారిటీ విభాగ అధ్యక్షుడు షేక్ ఖాజాలు శనివారం గంగానమ్మపేటలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శివకుమార్‌ను కలిశారు. తమకు పదవులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



అనుబంధ విభాగాల అధ్యక్షులతో శివకుమార్



నందివెలుగులో శ్రీకనకదుర్గమ్మ ఆలయంలో శివకుమార్

శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే

తెనాలి: దసరా పర్వదినం సందర్భంగా జరుగుతున్న శ్రీదేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శనివారం రాత్రి విస్తృతంగా పాల్గొన్నారు. రూరల్ మండల గ్రామం నందివెలుగులోని శ్రీకనక దుర్గాదేవి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో శనివారం రాత్రి మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం తెనాలి పట్టణంలోని డాంగే వారి వీధిలో దేవీ నవరాత్రుల ఉత్సవాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ధర్మరాజుల చెన్నకేశవులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్

తెనాలిఅర్బన్: దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ ప్రాణత్యాగం చేశారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్ అన్నారు. భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకుని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శివాజీచౌక్‌లోని ఆయన విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. జీఓ నెంబర్ 117, 118లను రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో మంత్రి లోకేష్ ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన తరువాత అయిన తన హామీని విస్మరించారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు మద్దినేని కిరణ్‌బాబు, నాయకులు చెరుకుమల్లి సింగారావు, బొల్లిముంత కృష్ణ, తుంగ బాలస్వామి, చెన్నూరి సాయి, కోట్లు, తేజ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సవరణపై అవగాహన పెంపొందించాలి

ఎంపీడీవో అత్తోట దీప్తి

తెనాలిటౌన్: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగిస్తూ తీసుకున్న నిర్ణయం ప్రజలకు తెలియజెప్పాలని, దీనిపై అవగాహన పెంపొందించాలని ఎంపీడీవో అత్తోట దీప్తి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల 800 రకాల ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గించినట్లు వెల్లడించారు. ప్రజలకు ఉపయోగకరమైన విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలియజెప్పాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జీఎస్టీ సవరణలను ప్రజలకు వివరించాలని తెలిపారు. సామాన్యులపై జీఎస్టీ భారం భారీగా తగ్గినట్లు వెల్లడించారు. దీనిపై గ్రామాల్లో సభలు నిర్వహించాలని తెలిపారు. సమావేశంలో సీడీపీవో పి.విజయగౌరి, ఎంఈవో మేకల లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

తెనాలిఅర్బన్: క్యాన్సర్‌పై మహిళలు అవగాహన కలిగి ఉండాలని స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్ డాక్టర్ వేముల ప్రియాంక పేర్కొన్నారు. స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సాలీపేటలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు 10 సంవత్సరాల తర్వాత వచ్చే క్యాన్సర్ కూడా ముందుగా గుర్తించవచ్చన్నారు. స్త్రీలలో గర్భాశయ, రొమ్ము క్యాన్సర్‌లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు. వీటికి వయస్సుతో సంబంధం ఉండదని చెప్పారు. 16వ వార్డు కౌన్సిలర్ దివి అనిత మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మహిళల కోసం ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ రావూరి మౌనిక, డాక్టర్ పి.హనోకు, డాక్టర్ పి.మధుబాబు, డాక్టర్ సుజిత, డాక్టర్ వినోద్‌బాబు, డాక్టర్ రమేష్‌లు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో సీడీపీవో విజయగౌరి, లెప్రాసీ డీపీఎంవో జంగం శ్యామ్, మలేరియా అధికారులు శ్రీకంఠ ఉమాకాంత్, అందె బాలచంద్రమౌళి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పౌరాణిక నాటక ప్రదర్శనలు జయప్రదం చేయాలి

తెనాలిటౌన్: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాదల శివన్నారాయణ సంస్మరణ సందర్భంగా ఆదివారం సాయంత్రం మండలంలోని కఠెవరం గ్రామంలో పలు పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ గంపల శివనాగేశ్వరరావు తెలియజేశారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. సాయంత్రం 6 గంటలకు సంస్మరణసభ, 7.30 గంటలకు అల్లూరి సీతారామరాజు ఏకపాత్రాభినయం, రేపేంటి హాస్య నాటిక, గయోపాఖ్యానం, చింతామణి (భవానీ సీను), సత్యహరిశ్చంద్ర (కాటి సీను) తదితర పౌరాణిక నాటకాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో తాడిబోయిన నాగేశ్వరరావు, ఫణికుమార్, నాగరాజు, కె.శ్రీనివాసరావు, ఎం.కుమార్‌బాబు, తదితరులు ఉన్నారు.

రేపు 108 వైణికులచే వీణ మహోత్సవం

తెనాలి: పట్టణ సాలి గ్రామ మఠం ఆధ్వర్యంలో పూజ్యశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామి స్వయం పర్యవేక్షణలో ఒక భారీ సంగీత ఉత్సవం జరగనుంది. శ్రీదేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా మూలా నక్షత్రం రోజైన 29వ తేదీ సాయంత్రం 5.15 గంటలకు చెంచుపేటలోని శ్రీపద్మావతి కల్యాణ మండపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. 108 మంది వీణ కళాకారులు ఈ కార్యక్రమంలో వీణా సంగీత ప్రదర్శన చేస్తారని పూజ్యశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి బాలస్వామి శనివారం తెలియజేశారు. వీణ కళాకారులతో కలిసి వీణను ధరించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బాలస్వామితో సాలిగ్రామ మఠం సంయుక్త కార్యదర్శి ముద్దాభక్తుని రమణయ్య, గుర్రం భాస్కర వెంకట సుధీర్, కమిటీ సభ్యులు ఉన్నారు.

ఆలయ శిఖర ప్రతిష్టాపన పోస్టర్ ఆవిష్కరణ

తెనాలి: స్థానిక నాజరుపేటలోని శ్రీ శృంగేరి శ్రీవిరూపాక్ష శ్రీ పీఠపాలిత శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలలో, పట్టణ నాజర్‌పేటలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి, అభయ వీరాంజనేయస్వామి దేవాలయంలో తూర్పువైపున నూతనంగా నిర్మించిన గాలిగోపురం, శిఖర ప్రతిష్టాపన కార్యక్రమం అక్టోబరు 10,11 తేదీల్లో వైభవంగా నిర్వహించనున్నారు. 11వ తేదీ ఉదయం 9.09 గంటలకు శ్రీ శృంగేరి శ్రీవిరూపాక్ష శ్రీపీఠ పాలిత శ్రీపరశివానందభారతిస్వామిచే ప్రతిష్టా కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమ పోస్టర్‌ను స్వామి భక్తులు అయిన శిల్పకారుడు, శ్రీసూర్యా శిల్పశాల అధినేత కాటూరి వెంకటేశ్వరరావు, శ్రీజనార్ధన జ్యూయలర్స్ అధినేత కొత్తమాసు వెంకట భ్రమరానంద్, తెనాలి డిజిటల్స్ అధినేత, తెనాలి మార్కెట్‌యార్డు చైర్మన్ తోట దుర్గాప్రసాద్, రాయల్ జ్యూయలర్స్ అధినేత ప్రదీప్‌కుమార్, యలమంచిలి గాంధీప్రసాద్, నవోదయ కాలేజి, స్కూల్స్ అధినేత చదలవాడ బుచ్చయ్యచౌదరి, నారిశెట్టి బాలసుబ్రహ్మణ్యం, ఆలయ అర్చకులు రవిస్వామి ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్ కె.చంద్రవేఖరరెడ్డి పర్యవేక్షించారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

తెనాలిఅర్బన్: తెనాలి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ పి.శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11.30 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో జరిగే సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన వహిస్తారని చెప్పారు. సమావేశంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు పాల్గొనాలని కోరారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90102 23706 (తెనాలి, వేమూరు, రేపల్లె)
99122 25447 (తెనాలి)
Office mail : sakshigntadvt@gmail.com

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

ADMISSIONS
■ Admissions Online-Phase-2, BA Hist or Spl Eng B.Com Comp App, B.Sc AI/Csc, PLNM Degree College, 9177408565

REAL ESTATE
■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెన్నదైనా ప్లాట్స్ అ/కొ. సంప్ర: జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 73823 96677
■ దసరా శుభాకాంక్షలు, గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మస్తాం లతీఫ్‌గారు. 9848986831
■ గుంటూరు NH16 వద్ద 1000 Sft 2BHK న్యూ ఫ్లాట్ 22ల, కంతేరు, లామ్, తోన్నలగడ్డ CRDA గ॥ 20, 23 వేలు స్పాట్ రిజిస్ట్రేషన్. 83418 39704
■ గుంటూరు సిటీ, టీచర్స్ కాలనీ, మల్లికార్జున రావుపురం, సాసైటీ, గోరంట్ల, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, పెదకాకాని, కాజా ప్లాట్లు అ॥ కొ॥ స్పాట్ రిజిస్ట్రేషన్. జనచైతన్య ప్రత్యేకత. 98494 73838

HOUSE FOR SALE
■ తెనాలి ఐతానగర్ గోలిడాంక వాటర్ ప్లాంట్ రోడ్, ఉత్తరం ఫేస్, పూర్తి వాస్తు ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకం. రాఘవ. 9133391224

OLD BUILDINGS
■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

PLOT FOR SALE
■ తూర్పు ఫేస్ గల 276 చ॥గ॥ ప్లాట్ గుంటూరు, కాకాని రోడ్డులో విజేత పేపర్ మిల్లు ఎదురు రోడ్‌లో ఇండియన్ గ్యాస్ గోడౌన్ దగ్గరలో కలదు. 9177125874, 9963674348
■ తూర్పు ఫేస్ కార్నర్ ప్లాట్ తెనాలి రామలింగేశ్వరపేట పాత ఆర్టీసి డిపో దగ్గర తోటవారివీధి నెం-2, 50x36 అడుగులు మొత్తం 200 గజాలు తూర్పు దక్షిణం రోడ్డు క్లియర్ టైటిల్ గజం 15000 (రేటు మాట్లాడుకోవచ్చు) ఫోన్ నెంబర్: 93997 64507
■ రెసిడెన్షియల్‌జోన్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పల్నాడు జిల్లా చిలకలూరిపేట బైపాస్‌కు దగ్గరలో DTCP అప్రూవ్డ్ స్థలాలు అమ్మబడునవు కలవు.చ.గ.రూ.4000/-మాత్రమే.9701689312

SERVICES
■ దేవాలయాలు, సంప్రదాయాలకు సేవ చేయడానికి & శ్లోకాలు, ఆచారాలు మరియు సనాతన ధర్మంపై ఆసక్తి గల వారు సం.ప్ర. 9392279699

దసరా స్పెషల్ ఆఫర్
సత్తెనపల్లి మున్సిపల్ లిమిట్స్‌లో గేటెడ్ కమ్యూనిటీ ఏరియాలో
2 & 3 బెడ్ రూమ్ ఫ్లాట్స్
₹.2,500/- మాత్రమే
97016 89312

PEST CONTROL
■ చెదపురుగులు, బొద్దింకలు నివారణ 5సం॥ గ్యారంటీ AN IS O 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ, లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED
■ పేరేచర్ల, పలకలూరు, గుంటూరు, ఆటోనగర్, పుల్లడిగుంట సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అ॥ 5th-10th. 7386585946, 7386743664
■ Wanted B or D pharmacy candidates to work in a pharmacy in guntur city, pci registration mandatory. 6300975241
■ గుంటూరు కొత్తపేట శ్రీవత్స మెడికల్ షాపు నందు పనిచేయుటకు లేడీస్ & జంట్స్ స్టాఫ్ కావలెను. 8464836686
■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం:20-25,000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. 99660 44671
■ రామకృష్ణ గ్రూప్ (AP NO-1), VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీ కేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీ 16-18 వేలు. ఏజెంట్ల కమీషన్ 5000/- 93981 78409, 82475 00792
■ షాప్‌లో పనిచేయుటకు గుమస్తాలు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్ : 8142842888, 8639348580
■ తెనాలి మంగళగిరి తాడేపల్లి అమరావతిలో పని చేయుటకు స్త్రీ/పు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ స్త్రీలు అర్హత: 10th, 50సం॥లోపు వారు కావలెను. 7337420359, 9912341209
■ తెనాలిలోని ప్రముఖ కంపెనీకి MS ఆఫీస్ అనుభవం గల స్టాఫ్ (Male) MBA / BBA చదివిన అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కావలెను. మంచి జీతం. 9490457852, 9490457859
■ సిరి స్వీట్‌షాపు నందు వంటచేయుటకు లేడీ వర్కర్స్‌కావలెను(కారంపొడులు, పచ్చళ్ళు, హోం ఫుడ్స్). అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత. 8am to 6pm. జీతం:12-15వేలు. 9347166699
■ సిరి స్వీట్ షాప్ నందు పనిచేయుటకు ఆటో మరియు కారు డ్రైవర్ కావలెను. జీతం: 15వేలు -20వేలు. సంప్ర॥ 9347166699

20% Discount AUG 27- SEP 30
గుంటూరు-Ch.పేట హైవేలో 100 పడకల ESI హాస్పిటల్
8331095126, 9100752099
■ గుంటూరులోని హాస్పిటల్ నందు ఇంగ్లీషులో OP పేర్లు రాయగలిగిన లేడీ రిసెప్షనిస్ట్ లోకల్ వారు కావలెను. ANM & GNM నర్సింగ్ స్టాఫ్ కావలెను. Contact: 9392192213
■ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా Software Courses, Softskills & spoken English లలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశం. Training కాలంలో అభ్యర్థులకు ఉచితంగా భోజనం & వసతి సౌకర్యాలు. 85200 55679
■ టాయ్‌మాల్ షోరూం గుంటూరు, నాయుడుపేట నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. వయస్సు 30సం॥లోపు. 7702173071, 9849835732
■ మంగళగిరి, సత్తెనపల్లి, లాం, గుజ్జనగుళ్ళ ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & గుంటూరు ఆఫీసు నందు DTP ఆపరేటర్ కావలెను. 9866618811, 9866618877
■ ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజిలో పని చేయుటకు లైబ్రరియన్స్, సివిల్ సూపర్వైజర్స్, సెక్యూరిటీ ఏజెన్సీ, గార్డినర్స్, క్యాంటీన్ ఫుడ్ సర్వింగ్ మెంబర్స్, లేడీవార్డెన్, నెట్వర్క్స్ అడ్మిన్, ప్లంబర్ & కార్పెంటర్స్ కావలెను. 9666777060, 8639848102
■ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ నందు పని చేయుటకు టెలికాలర్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 9502433551
■ స్త్రీ అభ్యర్థిని హిందూ 35 సం లోపు విజయవాడలో ఇంటిలోనే ఉంటూ అన్ని పనులు, మగ మనిషికి VEG వంట చేయుటకు జీ: 17 వేలు 92472 88381

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము.